

ఆలయ పూజారికి వెండి హారతి పల్లెంను అందజేస్తున్న భక్తులు

## వీరభద్రస్వామికి వెండి హారతి పల్లెం బహూకరణ

కురవి, అక్టోబర్ 7: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామికి మహబూబాబాద్‌లోని స్నేహనగర్‌కు చెందిన భక్తుడు గోనె శ్యామ్‌రావు- సునీత దంపతులు తమ కుమారుడు సాకేత్‌రావు జ్ఞాపకార్థం 19 తులాల(190 గ్రాముల) వెండి హారతి పల్లెంను శనివారం ఆలయ పూజారికి అందజేశారు. పూజారులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి శ్రీనివాస్‌రావు, మాధవి, వినోద, గర్రెపెల్లి వెంకన్న, వడ్డెపల్లి రాజేందర్, వేమిశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ వెంకట్‌రెడ్డి

## బీఆర్‌ఎస్‌తోనే సస్యశ్యామలం

**జడ్పీటీసీ వెంకట్‌రెడ్డి**

కురవి, అక్టోబర్ 7: బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం సస్యశ్యామలం అవుతున్నదని జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజ్)లో మంత్రి సత్యవతిరాథోడ్ కృషితో గుండ్రాతిమడుగు –పెద్దగుట్టతండా – తాట్యా తండా వరకు మంజూరైన రూ.150లక్షల బీటీ రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో తీర్చిదిద్దుతున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలంతా బాసటగా నిలవాలన్నారు. ఏడు దశాబ్దాలుగా జరగని అభివృద్ధిని తొమ్మిదేళ్లలో చేసి చూపించిన మహా నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. అన్నివర్గాలకు, ప్రతి గడపకు సంక్షేమం అందిస్తున్న పార్టీని మరిచిపోవద్దన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ హరిప్రసాద్, గుగులోత్ శ్రీరామ్‌నాయక్, కొంపల్లి శ్రీధర్‌రెడ్డి, కాంట్రాక్టర్ వెంకన్న, అనిల్‌రెడ్డి, సోమనర్సింహారెడ్డి, వార్డు సభ్యులు రాజు, భవానీ, ఉపేందర్, లాలు, లక్ష్మణ్, నాగేశ్, మల్లేశ్, ఉపేందర్, నాగన్న, వీరన్న, దీప్లా, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ చైతన్య

## దాట్లలో వైద్య శిబిరం

దంతాలపల్లి, అక్టోబర్ 7: మండలంలోని దాట్ల గ్రామంలో శనివారం దంతాలపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో 136 మందికి వైద్య పరీక్షలు చేశారు. 10మంది నుంచి రక్తనమూనాలు సేకరించారు. ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ.. గ్రామంలోని పల్లె దవాఖానలో డాక్టర్ అందుబాటులో ఉంటారని, ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన ఎంఎల్‌హెచ్‌పీ చైతన్య, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్‌ఎం సుభద్ర, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు, బియ్యం అందజేస్తున్న పవన్‌కుమార్

## అమ్మఒడి ఆశ్రమానికి బియ్యం అందజేత

దంతాలపల్లి, అక్టోబర్ 7: అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మరాపు పవన్‌కుమార్ జన్మదినం సందర్భంగా మండల పరిధి పెద్దముప్పారం గ్రామంలోని అమ్మఒడి ఆశ్రమంలో శనివారం కేక్ కట్ చేశారు. అనంతరం బియ్యం, పండ్లు, స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు నెమ్మది వెంకన్న, కోశాధికారి జంపయ్య, సురేశ్, కిరణ్, మధు, నరేశ్, సురేశ్, సతీశ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

- ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు
- ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభం

# మహిళలు స్వశక్తితో ఎదగాలి



కుట్టు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న ఉషాదయాకర్‌రావు

పెద్దవంగర, అక్టోబర్ 7: మహిళలు స్వశక్తితో ఎదగాలని, వారి అభివృద్ధితోనే దేశప్రగతి సాధ్యమని, ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా ఉచిత కుట్టు శిక్షణ ఇస్తున్నదని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని పెద్దవంగరలో మహిళల రెండో కుట్టు శిక్షణ శిబిరాన్ని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మహిళలు వ్యాపారవేత్తలుగా, స్వశక్తిగా ఎదగాలన్నదే మంత్రి దయాకర్‌రావు ఆకాంక్ష అన్నారు. కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కావాల్సిన అన్ని విధాలా సౌకర్యాలు కల్పిస్తున్నదని పేర్కొన్నారు. శిక్షణ ఇవ్వడంతో పాటు మహిళలకు ఉచిత భోజనం, శిక్షణాంతరం సర్టిఫికెట్, రూ.13వేల విలువ చేసే కుట్టు మిషన్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ రాము, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, పార్టీ నాయకులు సుధీర్‌కుమార్, లింగమూర్తి, మహిళలు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సేవలు గొప్పవి



ఉపాధి కూలీలకు బ్యాగ్ కిట్స్ అందజేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

పెద్దవంగర, అక్టోబర్ 7: నియోజకవర్గంలో నిరుపేదలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కాసాని కుమార్‌యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని కాన్వాయిగూడెం ఉపసర్పంచ్ తాండాల చంద్రయ్య, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఉపాధి హామీ కూలీలకు వాటర్ బాటిల్, బ్యాగ్ కిట్‌ను అందించి మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను చేపట్టి ఆపదలో ఆదుకోవడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి మార్గాలను అందించారని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన స్టడీ మెటీరియల్‌ను అందించి, యువతకు అండగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం ఆంజనేయులు, జనగాం సత్యనారాయణగౌడ్, ఎం ఆంజనేయులు, సీహెచ్ ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షుడు హరీశ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

# అధిక సాంద్రత పత్తి సాగుతో లాభాలు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్త వీరన్న

కేసముద్రం, అక్టోబర్ 7: అధిక సాంద్రత కలిగిన పత్తి సాగుతో అధికంగా లాభాలు పొందవచ్చని రీజనల్ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్త వీరన్న అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పత్తి పంటపై శనివారం ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ.. సాధారణ పద్ధతిలో పత్తి సాగు చేసినప్పుడు ఎకరానికి 5 నుంచి 6వేల మొక్కలు మాత్రమే వేసే అవకాశం, పంట కాలం ఎక్కువగా ఉంటుందన్నారు. అధిక సాంద్రత గల పత్తి సాగు చేస్తే ఎకరానికి 20 నుంచి 25వేల మొక్కలు వేసుకోవచ్చని, దీంతో దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఏక కాలంలో పంట చేతికి వస్తుందని, సాగులో రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మాలతి, ఏడీ లక్ష్మీనారాయణ, శాస్త్రవేత్తలు కిశోర్‌కుమార్, క్రాంతికుమార్, ఏవో వెంకన్న, ఆర్‌బీఎస్ గ్రామ కోఆర్డినేటర్ సంకు శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవోలు సుమన్, రహీం, రాజేందర్, మురళి పాల్గొన్నారు.

## చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కేసముద్రం, అక్టోబర్ 7: అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీడీపీవో డెబోరా అన్నారు. మండలంలోని ధర్మారం, వెంకట్యా తండాలోని అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ టీచర్ల, విద్యార్థుల హాజరు పట్టికను, ఆహార నిల్వలను పరిశీలించారు. పిల్లల బరువు, ఎత్తు కొలతలను చూసి రికార్డులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ.. ప్రతి రోజూ చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు క్రమం తప్పకుండా పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని సూచించారు. ఆమె వెంట అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రేమజ్యోతి, టీచర్లు లలిత, పద్మ తదితరులు ఉన్నారు.



చిన్నారుల బరువును పరిశీలిస్తున్న సీడీపీవో డెబోరా

## పశువుల ఆరోగ్యరక్షణపై శ్రద్ధ అవసరం

పెద్దవంగర, అక్టోబర్ 7: పశువుల ఆరోగ్య రక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని మండల పశువైద్యాధికారి రాజశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని పోచంపల్లిలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. పాడి పశువుల పెంపకాల్లో యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పాడి పశువుల్లో సీజనల్‌గా వచ్చే వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెడుతూ ఎప్పటికప్పుడు వైద్యుల సూచనలు, సలహాలు పాటిస్తే ఆరోగ్యకరమైన పశుసంపద వృద్ధి చెందుతుందన్నారు. శిబిరంలో 78 పశువులకు చికిత్స నిర్వహించి మినరల్ మిక్చర్, నట్టల మందులు అందజేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఈవో రఘుబాబు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ అనిల్, గోపాల మిత్రులు బండి చంద్రశేఖర్‌గౌడ్, వెంకన్నయాదవ్, యాకూబ్, మధు, మురళి, లవన్‌కుమార్, భిక్షపతి, పాడి రైతులు పాల్గొన్నారు.

### 'ఉపాధ్యాయ ఒలింపియాడ్‌లో గురునాథరావు'

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 7: కేసముద్రం మండలం పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు గురునాథరావు అంతర్జాతీయ స్థాయి ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ ఒలింపియాడ్‌లో పాల్గొన్నట్లు ఆయన శనివారం తెలిపారు. ఇది ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాలను అంచనా వేయడానికి మంచి అవకాశమన్నారు. ఒలింపియాడ్‌లో అందించే మూల్యాంకనం నివేదిక సహాయంతో ఉపాధ్యాయులు నూతన విద్యా విధానం, పనితీరును మెరుగు పర్చుకోవడానికి, గుణాత్మక విద్యను అందించేందుకు తోడ్పడుతుందన్నారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు

మరిపెడ, అక్టోబర్ 7: ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమని బీఆర్‌ఎస్ నాయకుడు గంట్ల రంగారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని సీతారామాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా పఠించారు. పూజల్లో బోనగిరి సత్యనారాయణ, పుల్లి రాము, ఎర్రోళ్ల శ్రీనివాస్, దిలీప్, వెంపటి లక్ష్మీనారాయణ, రూప్లానాయక్, పుల్లి రాము, బాలాజీ పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు